ఇస్రో వందో ప్రయోగం... 'నావిక్' మరింత విస్తృతం

గగన్‌యాన్-1 మిషన్ కోసం క్రూ మాడ్యూల్ సిద్ధం

- గగన్‌యాన్-1 మిషన్ సన్నాహక ప్రయోగాల్లో భాగంగా నిర్వహించే మానవ రహిత అంతరిక్ష యాత్ర కోసం క్రూ మాడ్యూల్‌ను ఇస్రో సిద్ధం చేసింది.
- తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్‌సీ)లో రూపొందించిన క్రూ మాడ్యూల్ అప్ రైటింగ్ సిస్టంను మహేంద్రగిరిలోని లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్ (ఎల్‌పీఎస్‌సీ)లో ప్రొపల్షన్ సిస్టంతో ఇస్రో విజయవంతంగా అనుసంధానం చేసిన తర్వాత జనవరి 21న శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రానికి పంపింది.
- మానవసహిత అంతరిక్ష ప్రయోగాల్లో తమ సామర్థ్యాలను నిరూపించుకునేందుకు ఇస్రో తొలిసారి గగన్‌యాన్-1 మిషన్ పేరిట చేపడుతున్న మానవరహిత ప్రయోగం కోసం ఈ క్రూ మాడ్యూల్‌ను సిద్ధం చేసింది.
- అన్ క్రూ మిషన్‌ను మార్చి నెలలో, మానవసహిత మిషన్‌ను ఇస్రో వచ్చే ఏడాది ప్రయోగించే అవకాశం ఉంది.

క్రూ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్ అంటే?

- ఇది ఒక రియాక్షన్ కంట్రోల్ సిస్టం (ఆర్‌సీఎస్).
- క్రూ మాడ్యూల్‌ను అంతరిక్షంలోకి తీసుకెళ్లి స్వేచ్ఛగా వదిలేశాక భూమి దిశగా దిగొచ్చేటప్పుడు దాని వేగాన్ని నియంత్రించి పారాచూట్‌ల సాయంతో నెమ్మదిగా సముద్రం మీదకు దిగేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇందులో అమర్చారు.
- కిందకు పడేటప్పుడు సూటిగా వచ్చేలా, అటూ ఇటూ తిరగకుండా, పల్టీలు కొట్టకుండా మూడురకాలుగా దాని భద్రతను చూడటమే ఆర్‌సీఎస్ పని.
- వ్యోమనౌక నుంచి విడిపోయి అంతరిక్షంలోకి చేరుకునేటప్పుడు, తిరిగి భూవాతావరణంలోకి ప్రవేశించేటప్పుడు పారాచూట్‌లు విచ్చుకోకముందు ఆర్‌సీఎస్‌ను వాడతారు.

భారతదేశం-సింగపూర్ దౌత్య సంబంధాలు 60 ఏళ్లు పూర్తి

- 2025 సంవత్సరం భారతదేశం, సింగపూర్ మధ్య దౌత్య సంబంధాల స్థాపన 60వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ ప్రెసిడెంట్ థర్మన్ షణ్ముగ రత్నం 2025, జనవరి 16న న్యూఢిల్లీలో ఒక ఉమ్మడి లోగోను ఆవిష్కరించారు.

అంశాలు

- భారతీయ, సింగపూర్ జాతీయ జెండాల్లోని రంగులను, భారతదేశ జాతీయ పుష్పం కమలం, సింగపూర్ జాతీయ పుష్పం ఆర్చిడ్‌లను తీసుకుని ఇరుదేశాల మధ్య 60ఏళ్ల దౌత్య బంధానికి గుర్తుగా ఈ లోగోను ఆవిష్కరించారు.
- ఈ లోగో ఇరుదేశాల మధ్య చిరకాల స్నేహానికి, ద్వైపాక్షిక సంబంధాలకు ప్రతీకగా నిలిచింది.
- ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు 1965 నుంచి ప్రారంభమయ్యాయి.
- 2005లో కాంప్రహెన్సివ్ ఎకనామిక్ కోఆపరేషన్ అగ్రిమెంట్‌పై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. 2023-24 నాటికి భారతదేశానికి సింగపూర్ 6వ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది.
- ఇరుదేశాలు ఈస్ట్ ఆసియా సమ్మిట్, G20 , కామన్వెల్త్, IORA (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్), IONS (ఇండియన్ ఓషన్ నేవల్ సింపోజియం) వంటి ఫోరంలలో సభ్య దేశాలుగా ఉన్నాయి.

ఇరుదేశాల సైనిక విన్యాసాలు: అగ్ని వారియర్ (ఆర్మీ), సింబెక్స్ (నేవీ)

- సింగపూర్ జనాభాలో 9% భారతీయులు ఉన్నారు. సింగపూర్ నాలుగు అధికారిక భాషల్లో తమిళం ఒకటిగా ఉంది.
- భారత్, సింగపూర్ మధ్య 60 ఏళ్ల దౌత్య బంధానికి గుర్తుగా తమ దేశానికి వచ్చే భారతీయ పర్యాటకులకు పలు ప్రోత్సాహకాలను సింగపూర్ ప్రకటించింది. ఏడాది పొడవునా ఇవి అమల్లో ఉంటాయి.
- భారత్ నుంచి వచ్చి సింగపూర్‌లోని క్యాపిటల్‌ల్యాండ్ చాంగీ విమానాశ్రయ గ్రూప్, ఐయాన్ ఆర్క్యార్డ్ ప్యారగాన్, ముస్తఫా మాల్స్‌ను సందర్శించే వారికి ప్రత్యేక రాయితీలు లభిస్తాయి.
- భారత్‌లోని 12 పర్యాటక సంస్థలతో సహా ఎయిరిండియా, ఇండిగో, సింగపూర్ ఎయిర్‌లైన్స్ వంటివి ఉత్తేజకరమైన పథకాలను అందించనున్నాయి.
- 'కేవలం స్నేహితుల మధ్య' పేరుతో భారతీయులకు ప్రత్యేక అతిథి సౌకర్యాలను సింగపూర్ అందించనుంది.
- 2024లో భారత్, సింగపూర్ మధ్య 55 లక్షల మంది ప్రయాణించారు. 2023తో పోలిస్తే ఇది 12శాతం అధికం. సింగపూర్‌కు భారత్ అతి పెద్ద పర్యాటక వనరుగా నిలుస్తుంది.

చీనాబ్ రైల్వే వంతెనపై 'వందే భారత్'

- జమ్మూకశ్మీర్‌లోని చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలో అత్యంత ఎత్తయిన రైల్వే వంతెనపై తొలిసారి వందే భారత్ రైలు పరుగులు పెట్టింది.
- కాత్రాలోని శ్రీమాత వైష్ణోదేవి రైల్వేస్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు సెమీ హైస్పీడ్ వందే భారత్ రైలు ప్రయాణించింది.
- కశ్మీర్‌లోయలోని అతిశీతల వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా ఈ వందే భారత్ రైలును ప్రత్యేకంగా రూపొందించారు.
- నీరు గడ్డ కట్టకుండా ఉంచేలా అత్యాధునిక హీటింగ్ వ్యవస్థలను ఇందులో ఏర్పాటు చేశారు.

ప్రపంచంలో అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన:

- కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు మొత్తం 272 కిలోమీటర్ల ఉదంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే ప్రాజెక్టులో భాగంగా చీనాబ్ వంతెనను నిర్మించారు. కాత్రా, రిసియా మధ్య కొంత పెండింగ్‌లో ఉంది. ఇది మరికొన్ని రోజుల్లో పూర్తి కానుంది.
- సంగల్దాన్, బనిహాల్ మీదుగా నేరుగా శ్రీనగర్, బారాముల్లా చేరుతాయి. దీంతో రోడ్డు మార్గంతో పోలిస్తే ఆరు గంటలు ఆదా అవుతుంది.
- ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ వంతెన జమ్మూకశ్మీర్‌లోని జమ్మూ డివిజన్ రియాసీ జిల్లా బక్కల్ – కౌరీ మధ్య ఉంది.
- నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తు నున్న ఈ రైల్వే వంతెన పొడవు 1,315 మీటర్లు.
- ఇప్పటివరకు చైనాలోని బైపాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబాయ్ రైల్వే వంతెన పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. పారిస్‌లోని ప్రఖ్యాత ఈఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువగా ఉంది.

కరెంట్ అఫైర్స్

మహారాష్ట్రను వణికిస్తున్న అరుదైన వ్యాధి

- మహారాష్ట్రలోని పుణెలో న్యూరోలాజికల్ డిజార్డర్ గులియన్ బారే సిండ్రోమ్(GBS) అనే నాడీ సంబంధిత అరుదైన వ్యాధి విజృంభిస్తుంది. ఈ వ్యాధి బారినపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. పుణెలో దాదాపు 73 మంది ఈ ప్రమాదకరమైన మెదడు వ్యాధి బారిన పడ్డారని సమాచారం..వీరిలో 47 మంది పురుషులు, 26 మంది స్త్రీలు ఉన్నారు.

గులియన్ బారే సిండ్రోమ్ అంటే?

- గులియన్ బారే సిండ్రోమ్ అనేది అరుదైన నాడీ సంబంధిత వ్యాధి(న్యూరోలాజికల్ డిజార్డర్). ఇది శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థపై దాడి చేస్తుంది.
- గులియన్ బారే సిండ్రోమ్ ప్రధానంగా ఫ్లూ, సైటోమెగలోవైరస్, ఎప్స్టీన్-బార్ వైరస్, జికా వైరస్ వల్ల సోకుతుంది. అలాగే, ఇది క్యాంపిలోబాక్టర్ జెజుని అనే బ్యాక్టీరియాతో కూడా సంబంధం కలిగి ఉంటుంది, ఇది గ్యాస్ట్రో ఎంటెరిటిస్‌కు కారణమవుతుంది.
- గులియన్ బారే సిండ్రోమ్ మనిషి శరీరంలోని కండరాల కదలికను నియంత్రించే నరాల వ్యవస్థను ప్రభావితం చేస్తుంది.
- మింగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా మారుతుంది. ముఖ్యంగా రోగనిరోధక వ్యవస్థ, నాడీ వ్యవస్థపై దాడి చేస్తుంది.
- సాధారణంగా సంక్రమణ తర్వాత అభివృద్ధి చెందుతుంది. ఈ వ్యాధి ఒక వ్యక్తి నుండి మరొకరికి సోకదు.

వ్యాధి లక్షణాలు

- నరాల బలహీనత. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తిమ్మిర్లు, పక్షవాతం వచ్చే అవకాశం ఉంది.
- మాట్లాడటం, మింగడం కూడా చాలా కష్టంగా అనిపిస్తుంది.
- దృష్టి సమస్యలను కూడా ఎదుర్కొనవలసి వస్తుంది.

విదేశీ పర్యటన రాజ్యాంగ హక్కు

- దేశంలోని ప్రతి పౌరునికి విదేశాల్లో పర్యటించే స్వేచ్ఛ ఉందని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఢిల్లీ కోర్టు స్పష్టం చేసింది.

కేసు నేపథ్యం

- మనీ లాండరింగ్ కేసులో క్వాలిటీ లిమిటెడ్ కంపెనీ మాజీ ప్రమోటర్ సిద్ధాంత్ గుప్తాపై జారీచేసిన లుక్‌అవుట్ సర్క్యులర్ (ఎల్‌వోసీ)ని రద్దు చేయాలని ఢిల్లీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని ఆదేశించింది.
- తనపై ఉన్న ఎల్‌వోసీని సస్పెండ్ చేసేలా ఈడీని ఆదేశించాలని, తద్వారా తన కూతురిని సింగపూర్‌కు తీసుకెళ్లి అక్కడ ఆమె ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైన ఏర్పాట్లు చేసే నిమిత్తం జనవరి 25 నుంచి ఫిబ్రవరి 8 వరకు ఆ దేశంలో పర్యటించేలా వీలు కల్పించాలని సిద్ధాంత్ గుప్తా పిటిషన్ దాఖలు చేశారు.
- దీన్ని విచారణకు స్వీకరించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి అంజూ బజాజ్ చందన విదేశాల్లో పర్యటించడం సహా స్వేచ్ఛగా సంచరించే హక్కు పిటిషనర్‌కు ఉన్నదని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలిపారు.
- నిర్దిష్ట అవసరం కోసం పరిమిత కాలం పాటు విదేశంలో పర్యటించేందుకు పిటిషనర్ అనుమతి కోరుతున్నందున ఆయనపై ఉన్న ఎల్‌వోసీని సస్పెండ్ చేసి, విదేశీ పర్యటనకు అనుమతించడంలో ఈడీ ఎలాంటి పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఉత్తర్వులు జారీ చేశారు.

ఇస్రో వందో ప్రయోగం

- ఇస్రో, శ్రీహరికోట సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్)లోని రెండో లాంచ్‌ప్యాడ నుంచి దాదాపు 2,500 కిలోల బరువున్న నావిక్-2(ఎన్‌వీఎస్-02) ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వీ-ఎఫ్15 రాకెట్ ద్వారా 2025, జనవరి 29న ప్రయోగించింది.
- ఈ ప్రయోగం ద్వారా ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని జియోసింక్రొనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (Geosynchronous Transfer Orbit) లోకి ప్రవేశపెట్టింది. దీని ద్వారా దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్ మరింత విస్తృతం కానుంది.
- ఈ సిరీస్‌లో మరో మూడు ఉపగ్రహాలను ఈ ఏడాదిలోనే ప్రయోగించేందుకు ఇస్రో సిద్ధమవుతుంది.

ప్రత్యేకతలు

- శ్రీహరికోటలో రాకెట్ కేంద్రం నిర్మించిన తర్వాత ఇస్రో చేపట్టిన వందో ప్రయోగం ఇది.
- నావిక్-2 ఉపగ్రహం నావిగేషన్ ఉపగ్రహాల సిరీస్‌లో 9వది. నావిక్ సిరీస్‌లో రెండోది. అయితే నావిక్ సిరీస్‌లో మొదటిది ఎన్‌వీఎస్-01 ఉపగ్రహం. దీన్ని జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్12 రాకెట్ ద్వారా 2023 లో ఇస్రో ప్రయోగించింది.
- జీఎస్ఎల్‌వీ-ఎఫ్15 రాకెట్ జీఎస్ఎల్‌వీ సిరీస్‌లో 17వ ప్రయోగం.
- పూర్తి స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన క్రయోజనిక్ ఇంజిన్‌తో 11వ ప్రయోగం.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్‌టీపీసీలో 400 ఖాళీలు

ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 400
- పోస్టులు: అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ (ఆపరేషన్)
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 1
- వెబ్‌సైట్: www.ntpc.co.in

హైదరాబాద్‌లో వాక్ ఇన్..

హైదరాబాద్ చర్లపల్లిలోని సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ (సీమెట్)లో తాత్కాలిప ప్రాతిపదికన కింది ఖాళీల కోసం ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 2
- పోస్టులు: ప్రాజెక్ట్ అసోసియేట్
- ఎంపిక: వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: మార్చి 3
- వెబ్‌సైట్: www.cmet.gov.in

మేనేజర్ పోస్టులు...

ఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (నాఫెడ్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 10
- పోస్టులు: డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్
- విభాగాలు: ఐటీ, అకౌంట్స్, లీగల్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 28
- వెబ్‌సైట్: https://www.nafed-india.com

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: ఎంబీఏ ప్రత్యేకం, జూ.ఇంటర్ మ్యాథ్స్ మోడల్ పేపర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

కోక్‌బోరోక్ ఏ రాష్ట్ర అధికారిక భాష?

ఫిబ్రవరి 16 తరువాయి..

7. అంతర్జాతీయ ఒంటెల ఉత్సవం ఏ రాష్ట్రంలో ప్రారంభమైంది?
1) గుజరాత్ 2) రాజస్థాన్
3) మధ్యప్రదేశ్ 4) బీహార్
8. షాంఘై కేంద్రంగా పని చేస్తున్న న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ గుజరాత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఎన్ని మిలియన్ల రుణం ఇవ్వడానికి కట్టుబడి ఉంది?
1) 500 మిలియన్ల డాలర్లు
2) 400 మిలియన్ల డాలర్లు
3) 300 మిలియన్ల డాలర్లు
4) 100 మిలియన్ల డాలర్లు
9. భారతీయ, జపనీయుల మధ్య ఉమ్మడి వ్యాయామం 'సహ్యోగ్ కైజిన్' అనేది ఏ విన్యాసం?
1) మిలిటరీ 2) నేవల్
3) ఎయిర్‌ఫోర్స్ 4) కోస్ట్‌గార్డ్
10. అసోం రాష్ట్రం కజిరంగాలో జరిగిన ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ రెండో సమావేశంలో నేషనల్ రివర్ ట్రాఫిక్ అండ్ నావిగేషన్ సిస్టమ్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి ఎవరు?
1) మన్‌సుఖ్ మాండవీయ
2) లలన్ సింగ్
3) సర్బానంద సోనోవాల్
4) కిరెన్ రిజిజు
11. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్ర మంత్రుల్లో ఎవరు హాజరయ్యారు?
1) జైశంకర్ 2) అమిత్ షా
3) నిర్మలా సీతారామన్
4) రాజ్‌నాథ్ సింగ్
12. అమెరికా మ్యాగజైన్ ట్రూక్ అండ్ ఫీల్డ్ న్యూస్ ద్వారా 2024లో ఉత్తమ జావెలిన్ త్రో అథ్లెట్‌గా ఎవరు ఎంపికయ్యారు?
1) అండర్సన్ పీటర్స్
2) అర్షద్ నదీమ్
3) నీరజ్ చోప్రా 4) ఎవరూ కాదు
13. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఏ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది?
1) కేరళ 2) గుజరాత్
3) తెలంగాణ 4) కర్ణాటక
14. ప్రపంచంలో రెండో అతిపెద్ద లిథియం నిల్వలు కలిగి ఉన్న దేశం?
1) రష్యా 2) యూఎస్ఏ
3) చైనా 4) ఫ్రాన్స్
15. భారతదేశ ఏఐ మిషన్‌తో ఏఐ ఆధారిత భాగస్వామ్యాన్ని ప్రకటించిన సంస్థ?
1) అమెజాన్ 2) గూగుల్
3) మైక్రోసాఫ్ట్ 4) మెటా
16. హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్ 2025లో భారత్ ర్యాంక్ ఎంత?
1) 81 2) 83 3) 85 4) 94
17. భారత్‌కు జనవరి 15న వచ్చిన సింగపూర్ అధ్యక్షుడు ఎవరు?
1) థర్మన్ షన్ముగరత్నం
2) లారెన్స్ వోంగ్
3) టన్ కిన్ లియాన్
4) హలిమహ్ యాకుబ్
18. భారత నావికా దళం ఆరో, చివరి అత్యాధునిక స్కార్పీన్ క్లాస్ జలాంతర్గామిని అందుకుంది. ఈ జలాంతర్గామిని ఎవరు అభివృద్ధి చేశారు?
1) కొచ్చిన్ షిప్‌యార్డ్
2) మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్
3) గోవా షిప్‌యార్డ్
4) రిలయన్స్ నేవల్ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్
19. దేశంలోని పశ్చిమ కనుమలను అంతరించిపోతున్న మంచినీటి జాతులకు కీలకమైన ప్రపంచ హాట్‌స్పాట్‌గా ఏ సంస్థ గుర్తించింది?
1) యునెస్కో 2) యునిసెఫ్
3) ఐయూసీఎన్ 4) డబ్ల్యూటీవో
20. ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డు 2025 సంవత్సరానికి ఎవరు అందుకున్నారు?
1) సయ్యద్ అన్వర్ కుర్షిద్
2) రామచంద్ర గుహ
3) వర్గీస్ రామచంద్ర
4) సంప్రీత్ గౌడ

సమాధానాలు

7. 2	8. 1	9. 4	10. 3
11. 1	12. 3	13. 3	14. 3
15. 3	16. 3	17. 1	18. 2
19. 3	20. 1		

గ్రూప్స్ ప్రత్యేకం

కరెంట్ అఫైర్స్

1. కశ్మీర్‌లోని గుండేర్‌బల్ జిల్లాలో 6.5 కి.మీ జడ్ మోడ్ సొరంగాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ నిర్మాణానికి ఎంత ఖర్చయ్యింది?
1) రూ.2,000 కోట్లు
2) రూ.2,500 కోట్లు
3) రూ.2,700 కోట్లు
4) రూ.3,000 కోట్లు
2. స్వార్మ్ డ్రోన్‌లను ఎదుర్కోవడానికి రూపొందించిన భారత మొదటి స్వదేశీ మైక్రో క్షిపణి వ్యవస్థ పేరు?
1) భార్గవ్ అస్త్రా 2) అగ్ని
3) వాయు 4) సరయు
3. భారత క్రికెట్ బోర్డు కోశాధికారిగా ఎవరు ఎన్నికయ్యారు?
1) రాజీవ శుక్లా
2) దేవజిత్ సైకియా
3) ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా
4) జై షా
4. 2025 మహాకుంభమేళా కోసం రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ చొరవలకు ఏ బ్యాంకు నాయకత్వం వహిస్తుంది?
1) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
2) పంజాబ్ నేషనల్ బ్యాంక్
3) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
4) బ్యాంక్ ఆఫ్ బరోడా
5. MOSPI నివేదించిన ప్రకారం 2024, డిసెంబర్‌లో వినియోగదారుల ధరల సూచిక ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం ఎంత?
1) 5 శాతం 2) 5.22 శాతం
3) 5.48 శాతం 4) 5.76 శాతం
6. ఆయుష్మాన్ భారత్ ప్రధాన్‌మంత్రి జన్ ఆరోగ్య యోజనలో చేరిన 34వ రాష్ట్రంగా ఒడిశా నిలిచింది. ప్రస్తుతం ఒడిశాలో ఉన్న ఏ ఆరోగ్య పథకం ఆయుష్మాన్ భారత్‌తో కలుస్తుంది?
1) బిజు స్వాస్థ్య కల్యాణ్ యోజన
2) నిరమయ హెల్త్ స్కీం
3) గోపబంధు జన్ ఆరోగ్య యోజన
4) ముఖ్యమంత్రి అమృతం యోజన
7. హజ్ 2025 కోసం సౌదీ అరేబియాతో భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. 1,75,025 మంది యాత్రికుల కోటా ఖరారుకు కేంద్ర మైనారిటీ మంత్రి ఒప్పందంపై సంతకం చేశారు. మైనారిటీ శాఖ మంత్రి ఎవరు?
1) కిరెన్ రిజిజు
2) మనసుఖ్ మాండవీయ
3) చిరాగ్ పాశ్వాన్
4) పశుపతి కుమార్ గౌడ
8. 2025, జనవరిలో 80 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న కష్టమర్ల కోసం ఐడీబీఐ బ్యాంక్ ఏ నూతన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని ప్రవేశపెట్టింది?
1) ఐడీబీఐ సూపర్ సీనియర్ ఎఫ్‌బీ
2) ఐడీబీఐ చిరంజీవి-సూపర్ సీనియర్ సిటిజన్ ఎఫ్‌డీ
3) ఐడీబీఐ గోల్డెన్ ఏజ్ ఎఫ్‌డీ
4) ఐడీబీఐ సీనియర్ సిటిజన్ ప్రీమియం ఎఫ్‌డీ
9. డీమ్యాట్ ఖాతాలు లేదా మ్యూచువల్ ఫండ్ ఫోలియోల కోసం సవరించిన సెబీ నిబంధనల ప్రకారం పెట్టుబడిదారుడు ఎంత మందిని నామినీలుగా ప్రకటించవచ్చు?
1) ఐదుగురిని 2) ఎనిమిది మందిని
3) 10 మందిని 4) 12 మందిని
10. 2025 ఖోఖో ప్రపంచ కప్‌లో భారత పురుషుల జట్టుకు ఎవరు నాయకత్వం వహించారు?
1) ప్రతి వాయ్‌కర్ 2) రాహుల్ శర్మ
3) రోహిత్ గౌడ 4) అర్విందర్ సింగ్
11. నూతనంగా ప్రారంభించిన జాతీయ పసుపు బోర్డుకు సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి.
ఎ. న్యూఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రారంభించారు
బి. బోర్డు మొదటి చైర్మన్‌గా పల్లె గంగారెడ్డి నియమితులయ్యారు
సి. జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది
డి. ప్రపంచంలో భారత్ రెండో అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు
1) ఎ, బి 2) బి, సి, డి
3) ఎ, డి 4) ఎ, సి, డి
12. సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సంక్షేమం, సౌలభ్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేక పోస్టు రిటైర్‌మెంట్ బెనిఫిట్ సెల్‌ను ప్రారంభించింది. సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ ఏ సంస్థకు అనుబంధ సంస్థ?
1) BHEL 2) NTPC
3) ONGC 4) CIL

13. గాన్ గై పండుగ పంటకాలం ముగిసే సమయానికి గుర్తుగా మణిపూర్‌లో ఈ పండుగను ఏ సంఘం జరుపుకొంటుంది?
1) మైతీ 2) కుకీ
3) కౌబీ/రాంగ్‌మియ్ నాగ
4) తంగ్‌కుల్
14. పావని నది ఏ రాష్ట్రం గుండా ప్రవహిస్తుంది?
1) ఒడిశా 2) తెలంగాణ
3) మహారాష్ట్ర 4) బీహార్
15. ఫాల్కేటెడ్ బాతు హర్యానాలోని ఏ రక్షిత ప్రాంతంలో కనిపించింది?
1) నహర్ వైల్డ్ లైఫ్ శాంక్చువరి
2) బిందావాస్ వైల్డ్ లైఫ్ శాంక్చువరి
3) సుల్తాన్‌పూర్ నేషనల్ పార్క్
4) కలేసర్ నేషనల్ పార్క్
16. 'మిడిల్ క్లాస్ ఇండియా: డ్రైవింగ్ చేంజ్ ఇన్ ది ట్వంటీఫస్ట్ సెంచరీ' పుస్తక రచయిత ఎవరు?
1) అరుంధతీ రాయ్
2) శశిథరూర్
3) మనీషా పాండే
4) రామచంద్ర గుహ
17. జెఫ్ బెజోస్ కంపెనీ బ్లూ ఆరిజిన్ ప్రయోగించిన మొదటి కక్ష్య రాకెట్ పేరు?
1) న్యూ షెపర్డ్ 2) ఫాల్కన్ హెవీ
3) న్యూ గ్లెన్ 4) స్టార్‌షిప్
18. పునర్నిర్మించిన అణుశక్తి కమిషన్ చైర్మన్ ఎవరు?
1) పరుల్ త్యాగి
2) పంకజ్ కుమార్ మిశ్రా
3) టీవీ సోమనాథన్
4) అజిత్ కుమార్ మహంతి
19. పీవీ సింధును ఏ స్పోర్ట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది?
1) Nike 2) Adidas
3) Reebok 4) Puma India
20. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యే ముందు కె.వినోద్ చంద్రన్ ఏ పదవిలో ఉన్నారు?
1) ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
2) పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
3) బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
4) కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
21. ప్రధాని మోదీ దేనిలో భాగంగా 'మిషన్ మౌసమ్'ను ప్రారంభించారు?
1) స్వామి వివేకానంద జయంతి
2) ఇండియా మెటీయోరాలాజికల్ విభాగం స్థాపన దినోత్సవం
3) జాతీయ భద్రత నెల
4) జాతీయ స్టార్టప్ దినోత్సవం
22. అత్యవసర పరిస్థితిలో జైలు శిక్ష అనుభవించిన వారికి ఒడిశా ప్రభుత్వం ఎంత నెల వారీ పెన్షన్ ప్రకటించింది?
1) రూ.20,000 2) రూ.15,000
3) రూ.25,000 4) రూ.10,000
23. డియెగోగార్షియా ద్వీపం ఏ సముద్రంలో ఉంది?
1) హిందూ మహాసముద్రం
2) అట్లాంటిక్ మహాసముద్రం
3) పసిఫిక్ మహాసముద్రం
4) ఆర్కిటిక్ మహాసముద్రం
24. భారత సైనిక సిబ్బంది ధైర్యసాహసాలు, త్యాగాలను గౌరవించేందుకు ఏటా జనవరి 15న భారత సైనిక దినోత్సవాన్ని జరుపుకొంటారు. 2025 భారత సైనిక దినోత్సవం థీమ్ ఏమిటి?
1) 'United we stand'
2) 'Samarth Bharat, Saksham Sena'
3) 'Courage and Honor'
4) 'India first, Army strong'
25. 2024, డిసెంబర్ ఐసీసీ ఉమెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును ఎవరు గెలుచుకున్నారు?
1) ఎలిసీ పెర్రీ
2) స్మృతి మంధాన
3) అన్నాబెల్ సదర్లాండ్
4) అలిసీ హీలి
26. భారత్‌లో జాతీయ స్టార్టప్ దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకొంటారు?
1) జనవరి 15 2) జనవరి 16
3) జనవరి 17 4) జనవరి 14
27. ఏ దేశం ఎక్సర్‌సైజ్ డివిల్‌స్ట్రైక్ నిర్వహించింది?
1) ఇండియా 2) నేపాల్
3) చైనా 4) భూటాన్
28. కోక్‌బోరోక్ ఏ రాష్ట్ర అధికారిక భాష?
1) మేఘాలయ 2) సిక్కిం
3) నాగాలాండ్ 4) త్రిపుర
29. మహిళలు నడిపించే స్టార్టప్‌లకు సాధికారత కల్పించడానికి SHE COHORT 3.0 చొరవను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం?
1) ఒడిశా 2) హర్యానా
3) పంజాబ్ 4) గుజరాత్
30. గంగాసాగర్ మేళా ఏ రాష్ట్రంలో జరుపుకొంటారు?
1) ఉత్తరాఖండ్
2) అరుణాచల్ ప్రదేశ్
3) పశ్చిమబెంగాల్ 4) జార్ఖండ్

సమాధానాలు

|